విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు : కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-మచిలీపట్నం : సైకో జగన్ నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నాయని మాజీ మంత్రి కొలు రవీంద్ర అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ నేతలు ఈ ప్రజావ్యతిరేక పాలనను ప్రశ్నిస్తే వీరిపై దాడులు, కేసులు, హింసాత్మక ఘటనలు, పోలీసు టార్చర్ పెట్టి బీసీలను భయబ్రాంతులకు గురిచేయడానికి ప్రజలు గమనిస్తున్నారన్నారు. దీనికి గన్నవరం విధ్వంసం ఒక తాజా ఉదాహరణ. గన్నవరం ఘటనలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై, పార్టీనేతల ఇళ్లపై, కార్యకర్తలపై దాడులు చేసి వారిఆస్తులు ధ్వంసం చేయడంతో పాటు వారినే పోలీస్ టార్చర్ కు గురిచేసి..ఆ బాధితులనే నిందితులుగా మార్చి, జైలుకు పంపిన వైనం చూస్తుంటే ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం పూర్తిగా మంట కలిపేశారు. ప్రజా స్వామ్యమాన్ని రక్షించవలసిన పోలీసులు జగన్ కు కొమ్ము కాస్తూ వైసీపీ నేతల అరాచకానికి అజ్యం పోస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టడం బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు వేధింపులు, మహిళలపై ఆకృత్యాలకు రాష్ట్రం వేదికగా మారిందన్నారు. ఈ ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాద విధానాన్ని విస్తృత పరచడం ద్వారా వచ్చే ఎన్నికల్లో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనేది వారి కుట్ర, వారి కుట్రను భగ్నం చేస్తాం వైసీపీ చీకటి రాజ్యాంగాన్ని కూకటి వేళ్ళతో పేకలిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ పాషా, కుంచె నాని, పిప్పళ్ళ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

భార్యా, భర్తలు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-గుడివాడ : ఎదుట వారిని నమ్మి మోసపోయి చివరకు అత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడులో చోటుచేసుకంది. వివరాల ప్రకారం వలివర్తిపాడుకు చెందిన బొడ్డు మహేష్, రాజేశ్వరిలు గురువారం ఉరివేసు కుని అత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. గమ నించిన స్థానికులు ఉరి నుండి మహేష్, రాజేశ్వరిలను తప్పించి స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తీసుకువచ్చారు. మహేష్‌కు పరిస్థితి విషయమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించారు. రాజేశ్వరి చికిత్సపొందుతూ మాట్లాడుతూ తాము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. మా గ్రామానికి చెందిన చింతా శ్రీను పోలంను కౌలు చేస్తునట్లు, ఈ క్రమంలో శ్రీను దగ్గర 4 సంవత్సరాల క్రితం రూ.10 లక్షలు డబ్బును దాచిపెట్టినట్లు తెలిపారు. తమకు డబ్బు అవసరమై అడుగగా శ్రీను మీకు నేను ఎందుకు డబ్బులు ఇవ్వాలని మోసపు మాటలు మాట్లాడంతో మనస్తాపంతో అత్మహత్యయత్నానికి పాల్పడినట్లు రాజేశ్వరి తెలిపారు.

రోడ్డు ప్రమాదబాధితులకు సాయం చేయాలి : మండలి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడ రోడ్డు ప్రమాద బాధితులకు ఈనెల 26వ తేదీ నాటికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం చల్లపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, చింతలమడ దళితుల పక్షాన వారి సమస్యల గురించి మాట్లాడితే రాజకీయం చేస్తున్నామని అంటున్నారనీ, ఆర్త జనపక్షాన నిలబడి వారి తరపున మాట్లాడటమే రాజకీయం అనీ, రాజకీయం అంటే దోచుకోవటం.. దాచుకోవటం కాదన్నారు. రైతు నాయకులు మిక్కిలినేని పాపారావును పరామర్శించి ఆరోగ్యపరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, టీడీపీ నేతలు మిక్కిలినేని మధు, రావి చిట్టి, చంద్ర వెంకటేశ్వరరావు, దిరిశం వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాయల చిట్టిబాబుకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మాతృభాషా దినోత్సవం రోజున రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు తదితర ప్రముఖుల చేతుల మీదుగా మాతృభాష సేవా శిరోమణి పురస్కారాన్ని తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు అందుకోవటం ఎంతో సముచితమని పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, శింగంశెట్టి చంద్రశేఖర్, గోళ్ళ నారాయణరావు, చీదెళ్ళ నాగేశ్వరరావు, మద్దెల శ్యాంప్రసాద్, దండు చంద్రశేఖర్, సయ్యద్ అలీ, చలపతిరావు, జిలాని ఖాన్, డేవిడ్ రాజు, ప్రసూన రామన్ తదితరులు చిట్టిబాబుకు అభినందనలు తెలిపి మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని కోరుతూ ఆయనను అభినందించారు.

సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించిన సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ముచ్చింతాలలో ఎంపీ యూపీ స్కూల్‌లో సీజనల్ హాస్టల్‌ను గురువారం వైసీపీ జగ్గయ్యపేట యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీపీ మార్కపుడి గాంధీ,జడ్పీటీసీ వుట్ల నాగమణి, వైస్ సర్పంచ్ కుర్రం మల్లేశ్వరి, హెచ్‌ఎం లింగయ్య,హాస్టల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రకాష్ కుమార్ తదితర నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేయడం అభ్యంతరకరమని, దీనివలన ఉద్యోగులు మనోభావాలు దెబ్బ తిన్నాయని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ దివాకర్ పేర్కొన్నారు. స్థానిక పూజిత కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఏపీ రెవెన్యూ జాయింట్ ఆక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర తేల్చుకోవాలేతప్పా అనాలోచిత ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వీఆర్‌ఏ నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు అన్ని తరగతులు ఉద్యోగులు, రాష్ట్ర రెవెన్యూ జేఏసీ ఛైర్మన్ విఎస్ దివాకర్, కన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు, వీఆర్‌ఏ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి ధైర్యం, డైరెక్ట్ వీఆర్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు పి జోసెఫ్, రెవిన్యూ కంప్యూటర్ల సంఘం అధ్యక్షులు సూరిబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు, తహశీసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

క్రోమాలో మ్యాజికల్ సమ్మర్ సేల్

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్) : భారతదేశపు మొట్టమొదటి మరియు ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా, తమ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సమ్మర్ సేల్‌ను ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది వినియోగదారులకు విస్తృత ఆఫర్లను హోమ్ అప్లయెన్సస్‌పై అందిస్తుందన్నారు. విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లు, రూమ్ కూలర్లు, రిఫ్రిజిరేటర్లపై 45 శాతం వరకూ తగ్గింపును వినియోగదారులు ఈ సమ్మర్ సేల్‌లో భాగంగా పొందవచ్చు. వినియోగదారులు 350కు పైగా ఏసీలు, 450కు పైగా రిఫ్రిజిరేటర్లను ఎక్స్ఛేంజ్, అప్‌గ్రేడ్ ప్రయోజనాలు, క్యాష్‌బ్యాక్‌ఆఫర్లు, 18 నెలల ఈఎంఐ అవకాశాలతో పొందవచ్చుని వివరించారు.

బాలల పరిరక్షణకు అందరూ పాటుపడాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పోలీసులు తమ దైనందిన విధి నిర్వహణలో బాలల పరిరక్షణకై పాటుపడాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి అరుణ సారిక ఆదేశించారు. జిల్లా పోలీస్ ఆఫీస్ మచిలీపట్నంలోని స్పందన కాన్ఫరెన్స్ హాల్లో గురువారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎల్ఎస్ఏ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి అరుణ సారిక శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనేది పాత నానుడని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనేది నూతన ఒరబడి అని తొలుత అందరూ గ్రహించాలన్నారు. దేశ భవిష్యత్తును సంరక్షించుకోవాలంటే ఉన్నతమైన ఆశయాలు కలిగిన బాల బాలికలను వారి బాల్యం నుంచే తీర్చేదిద్దడం అవసరమన్నారు. మన దేశ జనాభాలో దాదాపు 25 శాతం మంది చిన్నారులే ఉన్నారన్నారు. మన ముందు తరం వారు బాలలు వారి పరిరక్షణ, అక్షరాస్యత తదితర విషయాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగం ద్వారా బాల బాలికల ప్రయోజనాల కొరకు ఆర్టికల్ 15, 20, 21(ఏ), 23 (1), 24, 29 ల ద్వారా బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య, వారి ఆరోగ్య పరిరక్షణ, మానవ అక్రమ రవాణా నిషేధం తదితర అంశాల మీద కృషి చేశారన్నారు. ఇవే రాజ్యాంగ సూత్రాలను అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలను సైతం రూపొందించారన్నారు. మానవ అక్రమ రవాణా నిషేధిత చట్టం తీసుకురావడం ద్వారా బాల బాలికల సంక్షేమమే పరమావధిగా గౌరవ సుప్రీంకోర్టు సంపూర్ణ బెహ్లేవ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేస్తూ జిల్లా, గ్రామస్థాయిలో ఏర్పాటు చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిందన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు చీలి ముసలయ్య జువెనల్ జస్టిస్ యాక్ట్ 2015 రూల్స్ గురించి వివరించారు. తర్వాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కె. సువార్త బాలల సంక్షేమం ఉత్పన్నమయ్యే సమస్యలు గూర్చి వివరించారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి వి వరదరాజులు భారతీయ శిక్షాస్మృతి గూర్చి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ రిలేటింగ్ చిల్డ్రన్ విట్నెస్ పై ప్రసంగించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య, జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ వి రామాంజనేయులు, డిప్యూటీ ఎస్పీ మాసుం బాషా, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్ఆర్‌కె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొనకళ్ల నారాయణ హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్రంలో నియంత్రత పరిపాలన కొనసాగుతోందని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం గన్నవరంలో జరిగిన ఘటనపై పోలీసుల హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవ రంలో వైసిపి రౌడీ మూకలు నియోజవర్గ కార్యాలయంలో చొరబడి చేసిన విధ్వంసంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలమీద నాన్ బెయిల్ కేసులు పెట్టదాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఆళ్ల గోపాలకృష్ణ గృహనిర్బంధం

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం లోని రంగన్నగూడెంలో బుధ వారం రాత్రి సీనియర్ తెలుగు దేశం నేత ఆళ్ళ గోపాలకృష్ణకు గృహనిర్బంధం చేశారు. నిరసన వ్యక్తం చేసిన ఆళ్ళ ఉదయం 6 గంటల నుండి స్వగృహంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుసులూరి లక్ష్మినారాయణ,మొవ్వా శ్రీనివాసరావు, కసుకుర్తి అర్జునరావు, కనకవల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

వైవీ రావు లోటు తీరనిది

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద అకాల మరణం చెందిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి రావు సంస్మరణ సభ గురువారం ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ జాయింట్ సెక్రెటరీ డి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ వైవి రావు అకాల మరణం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కే కాదు, ఏఐటీయూసీ, సీపీఐకి, కార్మికవర్గానికే తీరనిలోటని అన్నారు. వైవీరావు రాష్ట్ర కౌన్సిల్‌లోనూ రాష్ట్ర ఎంప్లాయిస్ కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా ఉన్నారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వైవీరావు అకాల మరణం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌కి తీరని లోటని ఆయన చేసిన సేవలు మరువలేనియని, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డిపో కార్యదర్శి రాజేష్ యాదవ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగ సంఘ నాయకులు సుంకర రాఘవ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డైరెక్టర్ రాంబాబు, గ్యారేజీ కార్యదర్శి రాజేంద్ర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత జగనన్నదే..

రాష్ట్ర మంత్రులు తానేటి, అంబటి, బొత్స

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేద ప్రజల ఆర్థిక ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని, జగనన్న ప్రతి ఆలోచన పేదవాని సంక్షేమం కోసమేనని, పోరాటాలకు తావులేకుండా ఇళ్ల పట్టాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, అంబటి రాంబాబు, బొత్ససత్యనారాయణ అన్నారు. మంత్రులు తానేటి వనిత, అంబటి రాంబాబు, బొత్ససత్యనారాయణ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 64వ డివిజన్ కండ్రిక జంక్షన్ వద్ద రూ.3.65 కోట్లుతో నూజివీడు రోడ్లు అభివృద్ధి పనులకు, 62వ డివిజన్ ఎల్‌బీఎస్ నగర్‌లో రూ.కోటితో నిర్మించే కాపు కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసి 58వ డివిజన్‌లో రూ.1.06 కోట్లుతో నిర్మించిన అర్బన్ ప్రైమరీ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం వారు రాజరాజేశ్వరీపేటలో రిజిస్ట్రేషన్ రాయితీని కల్పిస్తూ ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఏదో ఒక మంచి చేయాలనే సీఎం ఆలోచనకు ప్రస్తుతం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలే నిదర్శనమన్నారు. పేద కుటుంబాల్లో మార్పు తీసుకురావాలని ప్రతి కుటుంబానికి 5, 6 సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నారన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలనదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.పేదలందరికి పక్కా గృహాలు, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధితో పాటు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించి అధునాతన వైద్య సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పేద వర్గాల ప్రజల కోసం ప్రతి క్షణం ఆలోచించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండడానికి ఇళ్లు, తినడానికి రేషన్, పిల్లలకు విద్యను అందించేందుకు పేదలందరికి ఇళ్లు, ఇంటి వద్దకే రేషన్ పంపిణీ, నాడు-నేడు, వంటి పథకాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. పేద పిల్లలకు మెరుగైన విద్యనందిస్తే భవిష్యత్‌లో స్థిర పడగలుగుతారనే ఉద్దేశంతో ప్రాథమిక విద్య నుండే విద్యార్థులకు అమ్మఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కాపుల సంక్షేమం కోసం కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి, జేసీ ఎస్.నుపూర్ అజయ్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మార్చి 30 కల్లా గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర మచిలీపట్నం : గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేసి రీసర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కమీషనర్ (సీసీఎల్ఏ) జి.సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో తన బంగ్లా నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో జరుగుతున్న రీసర్వే పురోగతిని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి కేటగిరీలో 17 గ్రామాలు, రెండవ కేటగిరీలో 83 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయ్యిందని, మూడవ కేటగిరీలో 61 గ్రామాల్లో రీసర్వే జరుగుతూ ఉందన్నారు. మొదటి, రెండు కేటగిరీలలో రీసర్వే పూర్తయిన 100 గ్రామాలలో 63,757 రాళ్లు (స్టోన్స్) జిల్లాకు చేరాయని, వాటిలో 8,367 స్టోన్స్ ప్లాంటేషన్ పూర్తయ్యాయని, మిగిలిన 55,390 స్టోన్స్ ప్లాంటేషన్ జరగాల్సి ఉందన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో మిగిలిన వాటికి స్టోన్స్ ప్లాంటేషన్ పూర్తికావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు : డీఆర్‌ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలను కల్పించడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు రైల్వే డివిజనల్ మేనేజర్ శివేంద్ర మోహన్ తెలిపారు. విజయవాడ డివిజన్ 131వ డివిజనల్ రైల్ యూజర్ల కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్‌యుసిసి) సమావేశాన్ని వర్చువల్ మోడ్ ద్వారా గురువారం నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్, డిఆర్ యుసీసీ ఛైర్మన్ శివేంద్ర మోహన్ సభ్యులను ఉద్దేశించి మాట్లా డుతూ ప్రస్తుత సంవత్సరం డివిజన్ పనితీరు గత దశాబ్దంలో అత్యుత్తమ ప్రగతి సాధించిందన్నారు.డివిజనల్ అధికారులు, సిబ్బంది ప్రజల అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని కొనియాడారు. నిర్వహణ, భద్రత సంబంధిత పనులు, రైలు ట్రాక్ పటిష్టత పనులు ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డివిజన్‌లోని 24 ప్రధాన స్టేషన్లలో మౌలిక సదుపాయాలు మరిన్ని కల్పించటంతో పాటు ప్రయాణీకుల సౌకర్యాల స్థాయిని పెంచడం కోసం "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద రాబోయే 2-3 సంవత్సరాలలో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పి.కిరణ్ కుమార్ గత 5 సంవత్సరాలలో డివిజన్ పనితీరు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు.

మట్టిమాఫియాకు అడ్డు లేదు-నివసించే అవకాశం లేదు

మండలపరిషత్తు సమావేశంలో సభ్యుల ఆగ్రహం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మట్టి మాఫియా, పేదల నివాస అవకాశాలపై మండలపరిషత్తులో పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన గురువారం విస్సన్నపేట మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాతకుంట్ల ఎంపీటీసీ సభ్యుడు తిరుపతి రావు, సర్పంచి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ, ఇష్టానుసారం చెరువులు తవ్వుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, తమ ఆధ్వర్యంలో పేదలు మేరువా మట్టి కోసం వెళితే, వెంటనే అధికారులు నిలువరిస్తూ, ఇబ్బందులు పెడుతున్నారన్నారు. చెరువులను ఇష్టానుసారం తవ్వుకునేందుకు ఒక వర్గానికి కొమ్ము కాయటం తగదని హెచ్చరించారు. విస్సన్నపేట-6 ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య మాట్లాడుతూ, జగనన్న కాలనీ ఏర్పాటు చేసి, ఏళ్లు గడుస్తున్నా, అవి పేదలకు చేరువ కాకపోవడానికి కారణాలేంటని ప్రశ్నించారు. అర్హులైన పేదలకు స్థలం చూపితే, తమ శక్తి మేర నివాసం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయమై తహశీల్దారు కె.లక్ష్మి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణలు మాట్లాడుతూ, గ్రామాల్లో మట్టి తరలించేవారంతా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవటంతో ఇబ్బందులు వస్తాయని, దీనిపై తానేం చేయలేనన్నారు. జగనన్న కాలనీని విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా ఏర్పాటు చేసి, అనంతరం పేదలకు హక్కులు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇందుకు నిధుల కేటాయింపులో జాప్యం నెలకొనటమే సమస్యకు కారణంగా పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న ఎమ్మెల్యే కె.రక్షణనిధి మాట్లాడుతూ, సమస్యలన్నీ గడపగడపకూ కార్యక్రమంలో తెలుసుకున్నామని, అధికారులతో కలసి అన్నింటిని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలుశాఖల అధికారులు తాము చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సమావేశానికి ఎమ్మెల్యే రక్షణనిధి హాజరు కాగానే సభ్యులు సమావేశంలోకి చొచ్చుకొచ్చి మరీ నిబంధనలకు విరుద్ధంగా పాలుపంచుకోవటం విమర్శలకు తావిచ్చింది. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: గృహసారథులు కన్వీనర్లు వాలంటీర్లు ప్రజల సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం వీరంకిలాకులో పాత సినిమా హాల్ కళ్యాణ మండపంలో గృహసారథుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని స్థానికంగా వున్న సమస్యలు వార్డు కన్వీనర్లు వాలంటీర్లు గృహ సారధులు పరిష్కరించి ముఖ్యమంత్రి కి మంచి పేరు తేవాల్సిన భాధ్యత వారిదేనని తెలిపారు.మార్చి 18వ తేది నుండి మొదలుపెట్టనున్న "మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకు వెళ్ళడానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజా జెడ్పిటిసి యేనుగ వెంకటరమణ కుమారి వైస్ ఎంపీపీ సోషల్ మీడియా కన్వీనర్ కొడమంచిలి మహేష్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంపై ఉన్న మమకారం 'పట్టాబి'పై లేదు

విశాలాంధ్ర-మచిలీపట్నం : వైసీపీ కార్యాలయంపై ఉన్న మమకారం జాతీయ నాయకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్యపై పాలకులకు లేకపోవడం బాధవేస్తోందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య అన్నారు. మచిలీపట్నంలో ఈశ్వర్ రెసిడెన్సిలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో పాల్గొని, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర వహించి ఆంధ్రబ్యాంకును స్థాపించిన ఒక విజన్ ఉన్న నాయకుడి, భోగరాజు పట్టాభి సీతారామయ్య తన స్వగ్రామమైన గుండుగొలను వదిలిపెట్టి బందరు అభివృద్ధికి ఎంతో పాటు అద్దాలన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట భవనం నిర్మిస్తే కులమతాలకు అతీతంగా అందరికీ ప్రయోజనం కలుగుతుందన్నారు. జనవరి 30వ తేదీన కృష్ణాజిల్లా కలెక్టరేట్ కార్యాలయం స్పందనలో పట్టాభి సీతారామయ్య పేరిట భవన నిర్మాణానికి పనులు వెంటనే చేపట్టాలని అర్జీ ఇచ్చినా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం సరైన విధానం కాదన్నారు. ఈ సమావేశంలో గన్నవరపు శ్రీనివాస్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పివి ఫణికుమార్, వి. రామకృష్ణారావు, ఏఆర్‌కే మూర్తి, విఎస్ఎస్ఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. పట్టాభి సీతారామయ్య స్మారక చిహ్నం భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలం వద్ద ఉద్రిక్తత. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాని కి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఓసి ఇవ్వాలంటూ ప్రభుత్వం పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి కేటాయించిన స్థలం వద్ద బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాగ్వివాదం ఏర్పడి ఉద్రిక్తత చోటు చేసుకుంది. అక్రమంగా ఎందుకు అరెస్టు చేస్తారంటూ పివి ఫణి కుమార్ పట్టాభి మెమోరియల్ కు కేటాయించిన స్థలంలో బైఠాయింపు జరిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య, గన్నవరపు శ్రీనివాస్, పి వి ఫణికుమార్ లను పోలీసులు వ్యాన్ లో ఎక్కించి చిలకలపూడి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి ఉదయం 11:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి, అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

పూల మార్కెట్‌లో దళారులదే హవా?

అనధికార మార్కెట్లో స్థానికేతురులదే పెత్తనం-విజయవాడ హోల్‌సేల్ పూల మార్కెట్ వర్తక సంఘం నాయకుల ఆరోపణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ క్లబ్ సమీపంలో ఏర్పాటు చేసిన రైతుమిత్ర పూలమార్కెట్ దళారులదేనని విజయవాడ హోల్‌సేల్ పూలమార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు ఆశోక్, ఉపాధ్యక్షులు రఫీ అన్నారు. గురువారం పూలమార్కెట్ వర్తక సంఘం కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ క్లబ్ సమీపంలో కృష్ణా నది కరకట్ట వద్ద కొందరు దళారులు ఏర్పాటు చేసిన రైతుమిత్ర పూల మార్కెట్ అనధికార నిర్మాణమని ఆరోపించారు. విజయవాడలో పూల వ్యాపారం దెబ్బ తీయాలనే దురుద్దేశాలతో తాము రైతులు వద్ద 20 శాతం కమీషన్ తీసుకొంటున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అక్కడ 64 సెంట్ల భూమిలో 82 షాపులు అనధికార నిర్మాణానికి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని అక్కడ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం ఇక్కడ వెల్లడించారు. ఐతే అక్కడ రైతులు అని చెప్పుకొనేవారంతా తెలంగాణ, ఉత్తరాంధ్ర, ప్రాంతాలకు చెందిన వారేనన్నారు. దానికి సంబంధించిన ఆధారాలు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక్కడ ఉన్న 81 షాపులు నిజమైన రైతుల భాగస్వామ్యంతో పూలవ్యాపారం చేస్తున్నామన్నారు. ఐతే ఇదే సమావేశంలో రైతులు కూడా ఈ మార్కెట్లో ఎలాంటి అక్రమాలు లేవని తాము పండించిన పూలను తామే అమ్ముకొంటున్నామని షాపుల యజమానులకు కేవలం 5 నుండి 10 శాతమే కమీషన్ ఇస్తున్నామని 20 శాతం కమీషన్ తమవద్ద వసూలు చేయడంలేదని మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కార్యదర్శి డి విఠల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి ఏ ప్రకాష్, కోశాధికారి పి శివదుర్గా ప్రకాష్‌పలువురు పూల రైతులు పాల్గొన్నారు. కాగా విజయవాడ క్లబ్ సమీపంలో ఉన్న రైతు మిత్ర షాపుల నిర్వహణలో లాండ్ మాఫియా, దళారులదే పైచేయిగా మారిందని రైతులు వాస్తవాలను గ్రహించాలని వారంతా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.

ధర్మవరం-గుత్తి డబ్లింగ్ విద్యుద్దీకరణ ప్రాజెక్ట్ పూర్తి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే శాఖ చివరి దశలో ఉన్నా ప్రాజెక్టులపై దృష్టి సారించడంతో మరో ముఖ్యమైన ప్రాజెక్టును అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలో డబ్లింగ్, విద్యుదీకరణను పూర్తి చేసుకున్న మరో కీలకమైన ప్రాజెక్ట్ అయిన చిగిచెర్ల నుండి ధర్మవరం మధ్య విభాగాన్ని డబ్లింగ్‌ను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకువచ్చారు. దాంతో గుత్తి నుంచి ధర్మవరం వరకు 90 కిలోమీటర్ల మేర ఇప్పుడు డబుల్ రైల్వే లైన్ కనెక్టివిటీతో విద్యుద్దీకరించబడింది.గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఒక ప్రాముఖ్యమైన రైలు లింక్, ఇది దక్షిణ భారత రాష్ట్రాలకు ఒక ప్రవేశ ద్వారంగా కూడా పనిచేస్తుంది.ఈ లైన్ రెండు తెలుగు రాష్ట్రాలను బెంగుళూరు, కర్ణాటక రాజధాని నగరం మరియు వెలుపల కలిపే ముఖ్యమైన మార్గాలలో ఒకటిగా పనిచేస్తుంది. రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ జెడ్ సర్వీస్ (రైట్స్) ద్వారా 90 కిలోమీటర్ల మేర గుత్తి -ధర్మవరం ప్రాజెక్టు డబ్లింగ్,విద్యుదీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం మంజూరైన వ్యయం రూ. 636.38 కోట్లు.గుత్తి - ధర్మవరం మధ్య 90 కిలోమీటర్ల మేర పనులు దశలవారీగా చేపట్టారు. మొదటగా కల్లూరు - గార్లదిన్నె మధ్య 13 కిలోమీటర్ల దూరం డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ పనులు సెప్టెంబర్, 2019 లో పూర్తయ్యాయి. దీని తర్వాత చిగిచెర్ల మరియు జంగాలపల్లె మధ్య 11 కిలోమీటర్లు జూన్ 2020లో, గార్లదిన్నె-తాటిచెర్ల మధ్య 9 కిలోమీటర్లు నవంబర్, 2020లో ప్రారంభించబడింది. 2021 అక్టోబర్‌లో కల్లూరు - గుత్తి మధ్య 27కి.మీ.లు మరియు ఆగస్ట్, 2022లో తాటిచెర్ల - జంగాలపల్లె మధ్య 19 కి.మీ.లు. ప్రారంభించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కమ్యూనిటీ హాల్స్, షాదీ ఖానా, కళ్యాణ మండపాలు ప్రజలకు అందుబాటులోకి ఉంచాలి

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉన్న కమ్యూనిటీ హాల్స్, షాదీఖానా, కళ్యాణమండపాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేసారు. పేద, మధ్యతరగతి కుటుంబాల శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకు నేందుకు నాటి నగరపాలక సంస్థ కమ్యూనిస్టుల పాలనలో నగరంలో అనేక ప్రాంతాలలో కమ్యూనిటీ హాల్స్, షాదీ ఖానా, కళ్యాణ మండపాలు నిర్మాణం చేపట్టారని, ఫలితంగా నామ మాత్రపు ధరలు చెల్లించి వివాహ, ఇతర శుభకార్యాలకు ఉపయోగపడేవి. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేయడంతో సుమారుగా అన్ని సచివాలయాలు కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలు, షాదీ ఖానాలు ఏర్పాటు చేయడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు శుభకార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అందుబాటులో లేకపోవడంతో ఇతర కళ్యాణ మండపాలను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. అధిక డబ్బులు చెల్లించలేని ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగే స్థలాల్లో సచివాలయాలను ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని గతంలో కోర్టులు కూడా పలు సందర్భాలలో వ్యాఖ్యానించిందని అన్నారు. 9/12 అడుగుల విస్తీరణలో సచివాలయ నిర్వహణ చేసుకోవాలని ప్రభుత్వ నామ్స్ ఉండగా పెద్ద పెద్ద కళ్యాణ మండపాలలో నిర్వహించాల్సిన అవసరంలేదని, ప్రజల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కళ్యాణ మండపాలు, షాదీ ఖానాలు, కమ్యూనిటీ హాల్స్ ఉన్న సచివాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించి ప్రజలు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అనంతరం కమ్యూనిటీ హాలు, కళ్యాణ మండపం, షాదీఖానలో పనిచేస్తున్న సచివాలయాల ఫోటోలను చూపించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, మూలి సాంబశివరావులు పాల్గొన్నారు.

మార్చి 2 మహాధర్నాను జయప్రదం చేయండి

-సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు
-మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : టిడ్కో జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు వెంటనే ఇళ్ళు కేటాయించాలని కోరు తూ సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో మార్చి 2వ తేదిన జరిగే 'మహాధర్నా'ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. దాసరిభవన్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో 'మహాధర్నాపోస్టర్' పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీల నిర్మాణం చేపట్టిందన్నారు. అయితే ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, స్టీల్, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపుల ధరలు పెరగంతో ఆటు కూలీల ధరలు కూడా బాగా పెరిగాయని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు ఇంటికి పునాదులు వేయటానికే సరిపోవన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఆ మొత్తాన్ని రూ.5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు తక్షణం ఇంటి నిర్మాణం చేపట్టకపోతే రద్దు చేస్తాం అంటూ వలంటీర్లు బెదిరింపులకు పాల్పడున్నారని కాలనీల్లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, కరెంటు, నీళ్ల లేకుండా ఏ విధంగా ఇల్లు నిర్మించుకుంటారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడున్నరేళు అయినా పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. టిడ్కో ఇళ్లను అన్ని వసతులతో పూర్తి వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల కేటాయిం చాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గత రెండు నెలలుగా వివిధ రూపాల్లో పోరాటం చేస్తుందన్నారు. ముందుగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిందని, ఇళ్ల నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయ్, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటీ అనే అంశాలను నేరుగా లబ్ధిదారులను కలిసి మాట్లాడామని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల కేటాయించాలని దీక్షలు, నిరసనలు, ధర్నాలు చేశారన్నారు. అధికారులకు వినతి పత్రాలు అందించామని గుర్తుచేశారు. లబ్ధిదారుల నుంచి వారు సంతకాలు చేసి అర్జీలు స్వీకరించి అధికారులకు అందజేశామని చెప్పారు. ఉద్యమంలో భాగంగా మార్చి 2వ తేదిన విజయవాడలో రాష్ట్రస్థాయి 'మహాధర్నా'ను చేపట్టినట్లు తెలిపారు. ఈ ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల లబ్ధిదారులు హాజరవుతారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండల నుంచి లబ్ధిదారులు ఈ మహాధర్నాలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. జిల్లాలో సీపీఐ శ్రేణులు ఈ ధర్నాను జయప్రదం చేయటానికి సమాయత్తం కావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బుద్ది రమేష్, లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, పంచదార్ల దుర్గాంబ పాల్గొన్నారు.

పట్టాలిచ్చారు, ఇళ్లు కూడా వెంటనే పూర్తి చేసి ఇవ్వండి

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 59వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్ధిదారుల సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి భాస్కర్ రావు మాట్లాడుతూ ఇళ్ల ఇస్తాం డబ్బులు కట్టండి లేదా పట్టాలు రద్దు చేస్తామని వాలంటీర్లు లబ్ధిదారులను బెదిరించడం శోచనీయమన్నారు. జగనన్న ఇళ్లకు ప్రభుత్వం ఇచ్చే 1,80,000 రూపాయలకు పునాదులు కూడా పూర్తికావని కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చినాటికి అన్ని మౌలిక వసతులతో ఇళ్ల లబ్ధిదారులకు స్వాధీనపర్చాలన్నారు. పూర్తి అయిన టిడ్కో ఇళ్ల కూడా వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారులందరూ మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి ఎస్.కే.సుభాని, నాయకులు కే ఆదినారాయణ, ఎం రవికుమార్, ఎస్కే కరిముల్లా పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ చర్యలు శూన్యం

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం సాయి కుమార్ ఆరోపించారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, శిధిలమైన కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కనీసం తరగతుల నిర్వహణకు కూడా రూం లు లేక బాలికల వసతి గృహంలో లో ఆర్ట్స్ విద్యార్థులకు తరగతులు నిర్వహించడం శోచనీయమన్నారు. శిధిలావస్థకు చేరిన డిగ్రీ కళాశాలలో కనీస సదుపాయాలు, అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు నానావస్తలు పడుతున్నారని, బాలికల వసతి గృహాల్లో క్లాసులు జరపడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. వసతి గృహాల్లో ఉన్న బాలికల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వేరే చోట పెట్టడమేమిటని, వారికి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సాయి కుమార్ ప్రశ్నించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత జిల్లా యంత్రాంగానికి సరైన మార్గదర్శకాలు సూచించి, శిథిలావస్థలో ఉన్న కళాశాల భవన సముదాయాన్ని తొలగించి, నూతన భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ అమ్మవారికి వెండి తాపడం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పుట్రేల మారెమ్మ అమ్మవారికి దాతలు వెండితాపడం బహుకరించారు. వి.శ్రీనివాసరావు, శ్రీరంగనాయకి దంపతులు 4 కిలోల వెండితో రూపొందించిన తాపడాన్ని బహుకరించారు. దీనిని స్థానిక ఎమ్మెల్యే కె.రక్షణనిధి చేతులమీదుగా దేవాలయ చైర్మన్ కోటగిరి సునీల్‌బాబుకు గురువారం అందజేశారు.

కాలిపోయిన ఇంటిని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-గంపలగూడెం : అర్లపాడులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాలిపోయిన ఇంటిని ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి గురువారం ఇంటిని పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రమేష్ ఇంట్లోని సామాన్లు, బీరువాలోని నగదు, బంగారు నగలు అగ్నికి ఆహుతి అయిపోయాయి. గ్రామ రెవెన్యూ అధికారి మూర్తి కాలిపోయిన ఇంట్లోనే సామాన్లను నమోదు చేసి తహసీల్దార్‌కు అందజేశారు.

హస్త కళలను ఆదరించండి : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : లేపాక్షి క్రాఫ్ట్ బజార్ ప్రదర్శనలో అలరిస్తున్న హస్త కళలను ఆదరించి హస్త కళాకారులను ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హస్త కళల ప్రదర్శన లేపాక్షి క్రాఫ్ట్ బజార్-2023ను గురువారం జేసీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రాచీన హస్త కళలు మన సాంస్కృతి సాంప్రదాయలకు నిదర్శనమన్నారు. దేశంలోని అనేక రాష్ట్రలకు చెందిన హస్త కళాకారులు వారి కళా నైపుణ్యంతో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేసి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఎంతో మంది కళాకారులు నేటికి హస్త కళారూపాలకు జీవం పోస్తున్నటువంటి వారిని ఆదరించి ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలోని కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, తెలంగాణ తదితర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి చీరాల చేనేత వస్త్రాలు, హైదరాబాద్ ముత్యాలు, బ్లాక్ మెటల్ వస్తువులు, డోక్రా కేస్టింగ్, డ్రై ఫ్లవర్స్ వంటి అనేక కళా రూపాలను ఒకే వేదికపై తీసుకువచ్చి ప్రదర్శించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఏడీ ఎం.విశ్వ, హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బీ.విజయ లక్ష్మి, వీవర్స్ సర్వీస్ సెంటర్ ఏడీ ఎన్. అపర్ణ లక్ష్మి, లేపాక్షి అధికారులు, సిబ్బంది, హస్త కళాకారులు పాల్గొన్నారు.

నేడు నగరానికి కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ నేడు నగరానికి రానున్నారు. మంత్రి బెంగుళూరు నుండి విమానంలో బయలు దేరి ఈ నెల 24వ తేది శుక్రవారం మధ్యాహ్నం 1.05 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 3.00గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నగరంలో ఏర్పాటు చేసిన బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఎల్ వీపీఈఐ నవజాత శిశువులకు పరీక్షలు

విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్) : ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నవ జాత శిశువుల్లో అంధత్వాన్ని నివారించడంలో ప్రధాన మైలురాయిని అధిగమించినట్లు డా సమీరా నాయక్ (కన్సల్టెంట్, అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్), కోడి వెంకటాద్రి చౌదరి (ప్రాంగణం, విజయవాడ, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ)లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మైలురాయిని సాధించిన గుర్తుగా ఎల్విపిఇఐ ఒక అపూర్వమైన ప్రత్యేక అట్లాస్ ఎల్విపిఇఐ అట్లాస్ ఆఫ్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ అండ్ అదర్ నియోనేటల్ రెటినల్ డీజీజెస్' ప్రారంభించినట్లు చెప్పారు.

బడి బయట విద్యార్థులను బడికి రప్పించాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి ఉమామహేశ్వర రావు అకాడమిక్ మోనిటరింగ్ అధికారి టీ రాంబాబు మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి విద్య అందజేయాలనే ఉద్దేశంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తుందని. ఈ అవకాశాన్ని బడి బయట పిల్లలు, వారి తల్లిదండ్రులు అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల కు పంపించాలని అన్నారు. అలా చేయకపోతే ప్రభుత్వ పథకాలు నిలిపివేయబడతాయని తెలిపారు నాడు నేడు ఫేస్ 2 పనులను మరియు బైజూస్ ట్యాబ్, కాన్స్టంట్ రిథమ్ లపై చర్చించారు ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీర్లపాడు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ అండ్ సిఆర్పిలు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో రోడ్డుప్రమాదం...?

ఇద్దరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో గురువారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇరువురు యువకులు తీవ్రగాయాలకు గురయ్యారు. విస్సన్నపేటకు చెందిన ఎస్.గోపి, జి.మహేష్ అనే యువకులు గాంధీబొమ్మ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వైపు ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రమాదం సంభవించింది. కేపీఆర్ కన్వెన్షన్ సమీపంలో ఎదురుగా రాంగ్‌రూట్‌లో వేగంగా ఒక ద్విచక్రవాహనంపై వచ్చిన యువకుడు వీరి వాహనాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో గోపి, మహేష్‌లు తీవ్రగాయాలకు గురవ్వగా, ప్రమాదానికి కారణమైన యువకుడిని మరికొందరు యువకులు వచ్చి, వేరే వాహనంపై అక్కడి నుంచి తరలించారు. సమాచారం అందుకున్న విస్సన్నపేట 108 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, బాధితులను నూజివీడు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. తమ వాహనాన్ని ఢీకొట్టిన యువకుడు తీవ్రమైన మత్తులో ఉన్నారని బాధితులు వాపోయారు. ఈలోగా సంబంధిత యువకుడు, కొందరు చిన్నారులతో కలసి గంజాయి సేవిస్తున్న వీడియోలు సోషల్‌మీడియాలో బహిర్గతం కావటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ధర్మల్ బూడిద(ఫ్లై యాష్) ఆరోగ్యాలు హరిస్తుందని స్థానికుల ఆందోళన

- ప్రజాందోళనకు సీపీఐ మద్దతు
- స్తంభించిన బూడిద రవాణా

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: ఈ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే థర్మల్ బూడిద తమ ప్రాణాలను తీస్తుందని బూడిద వాహనాలు ఇటువైపు నడపవద్దు మహాప్రభో అంటూ ఇబ్రహీంపట్నం లోని కొండపల్లి ఖిల్లా రోడ్డులోని నివాసులు గురువారం రోడ్డెక్కి బూడిద రవాణా చేసే వాహనాలను తిరగకుండా స్తంభింపజేశారు. ఈ సంఘటన తెలుసుకున్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్. కోటేశ్వరరావు, మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డీ రమేష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ఎన్.వి. కృష్ణారావు తదితరులు హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లి ఆందోళన చేస్తున్న ప్రజలకు సీపీఐ తరపున వారు పూర్తి మద్దతు తెలియజేశారు ఆందోళకారులను అడిగి వారు పడుతున్న బాధలను తెలుసుకున్నారు. అనంతరం సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చే వారేగాని మరే కష్టాలను పట్టించుకోవటం లేదని ప్రజలు తమ ముందు వాపోయారని చెప్పారు. సీపీఐ నాయకులుగా మీరు వచ్చి మా భాధలనడిగి తెలుసుకుంటున్నారు. మీరైనా మాకండగా నిలబడి ఈ బూడిద మహమ్మారి నుండి మమ్మల్ని కాపాడండంటూ తమతో గోదు వెళ్ళబోసుకున్నారని తెలిపారు. బుడమేటి కట్టమీద ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న సుమారు 450 కుటుంబాలకు పైగా ఉన్న పేదల ఇళ్ల తొలగించి ఇక్కడ స్థలాలు ఇచ్చి ఈ బూడిద చెరువులో పడి చావండి అన్నట్లు ఆనాటి పాలకులు చేశారని విమర్శించారు. ఇప్పుడు బడా నేతల అనుచరులందరూ పోటాపోటీగా బూడిదను అమ్ముకుంటున్నారని చెప్పారు. ఈ బూడిదను 30 నుండి 40 టన్నుల వరకు లోడ్ చేసి హెవీ టిప్పర్లను రోజుకు కనీసం 500కు పైగా వాహనాలు తిప్పుతూ, ఈ ఏరియాలోని మొత్తం వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. రవాణా చేసే సందర్భంగా చెలరేగే బూడిద ఇక్కడి ప్రజల ఆరోగ్యాలను బలి తీసుకుంటుందన్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, దగ్గితే నోటి వెంట రక్తం పడటం, లాంటి రోగాలతో కూలి చేసుకుని బతికే వీళ్ల మందులు కొనే స్తోమత లేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారివారి అనారోగ్య సమస్యలను వివరిస్తూ జి. విజయమ్మ అనే మహిళ కంటతడి పెట్టిందని, వల్లపు నాగేంద్రమ్మ, చల్లా ఆదిలక్ష్మి అనే వారు గొంతులో కళ్లే, నొప్పి, ఫాంక్రియాటైటిస్ తో ఇన్ఫెక్షన్లకు లోనై మందులు వాడినా కష్టాలు పడుతున్నామని, ఉప్పు జ్యోతి, ఆలకుంట వెంకటమ్మలు ఈ లారీల రద్దీలో ఇళ్లలో నుండి బయటకు రాలేక పోతున్నామని, యాక్సిడెంట్లు జరిగినా పట్టించుకునే దిక్కేలేదని, బండారు వెంకటమ్మ కళ్ళు బూడిదమయమై మంటలతో కంటి చూపు కూడా తగ్గిపోతుందని వాపోయిందని, ఒంటిపులి కృష్ణ, బి రమాదేవి, చల్లా కిషోర్ లు వారి బాధలను వివరిస్తూ కిడ్నీ వ్యాధులు, చర్మ రోగాలు, గుండె జబ్బులతో అల్లాడుతున్నామని యిలా అనేకమంది స్థానికులు వారు పడుతున్న బాధలను సీపీఐ బృందానికి వివరించారని కోటేశ్వరరావు తెలిపారు. అంతే కాకుండా పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న కొండపల్లి ఖిల్లాకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుగిటారని చెప్పారు. బూడిద కారణంగా వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఇంత తీవ్రమైన పరిస్థితులలో బూడిద రవాణాను ఖిల్లా రోడ్లో పూర్తిగా నిషేధించి ప్రజలకు ఏమాత్రం నష్టం కలుగని విధంగా ప్రత్యామ్నాయ చర్యలను అధికారులు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, అయాన్ ఐ' హాస్పటల్ సంయుక్తంగా వన్‌టౌన్‌లోని వస్త్రలతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని హాస్పటల్స్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత్‌శర్మ తెలిపారు. ఆర్థో శిబిరంలో 350 మంది, కంటి వైద్య శిబిరంలో 226 మంది వైద్య పరీక్షలు చేసి తగిన సూచనలు చేయటం జరిగిందన్నారు. వస్త్రలత సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరాలను వినియోగించుకున్నారని చెప్పారు.

బీసీలకు రాజ్యాధికారం కల్పించిన సీఎం జగన్

విశాలాంధ్ర-తిరువూరు: ఇప్పటివరకు రాజకీయ పార్టీలన్నీ తమ గెలుపు కోసం కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకున్న బీసీ లకు రాజ్యాధికారం కల్పించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి అన్నారు. గురువారం తిరువూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెనుకబడిన కులాలకు మంత్రి వర్గంలో మంత్రులుగా, రాజ్యసభలో ఎమ్మెల్సీలుగా పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జిల్లాపరిషత్ చైర్మన్లు, నగర మేయర్లు, వివిధ కార్పొరేషన్ లకు ఛైర్మెన్లు గా బీసీలను నియమించడమే కాకుండా జనరల్ కేటగిరీలో కూడ 65 శాతం వెనుకబడిన తరగతులకు జగన్మోహన్ రెడ్డి అవకాశాలు కల్పించారని విజయలక్ష్మి తెలిపారు. బీసీల తోక కత్తిరిస్తానని, ఎస్సీలు పుట్టాలని ఎవరు కోరుకుంటారని, బీసీ లు సుప్రీం కోర్టు జడ్జిలగా పనికిరారని వ్యగ్యంగా, కించపరిచే విధంగా మాటల్లాడిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇప్పుడు బీసీ లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రిలు ఎందరు ఉన్నా, ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా బీసీలకు సామజిక న్యాయం, రాజ్యాధికారం ఒక్క జగనన్న కల్పించారని, రానున్న రోజుల్లో సైతం వెనుకబడిన కులాలు, నిమ్న జాతుల ప్రజలకు మరిన్ని అవకాశాలు దక్కాలంటే, అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు వైసీపీకి తెలిపి, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు.

డాక్టర్ లక్కిరెడ్డి హనుమరెడ్డికి విద్యాదాన శిరోమణి బిరుదు ప్రధానం

విశాలాంధ్ర-మైలవరం : విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. కళాశాలలో మౌలిక వసతులు పెంచడం విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. మైలవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నెలకొల్పిన స్కిల్ హబ్, ఆడిటోరియం, తరగతి గదులతో పాటు నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభోత్స కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిందని విద్యా ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కళాశాల భవన నిర్మాణదాత డాక్టర్ అనిమరెడ్డి 2. 25 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన లక్కిరెడ్డి విక్రమ్ సిద్దార్థ ఆడిటోరియాన్ని, తరగతి గదులను సిద్ధం చేశామని ,పూర్తిస్థాయిలో అవి విద్యార్థులకు వినియోలోకి వచ్చాయన్నారు. అనంతరం జరిగిన సభలో విద్య కోసం డాక్టర్ లక్కిరెడ్డి హనుమ రెడ్డి చేస్తున్న కృషిని అందరు కొనియాడారు. కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి విద్య కోసం ఆయన చేస్తున్న కృషికి డాక్టర్ హనుమ రెడ్డికి విద్యాదాన శిరోమణి బిరుదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీలరావు, పలువురు అధికారులు నాయకులు అధ్యాపకులు అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-2-2023 శనివారం ఉ॥ 11 గం॥లకు గవర్నరుపేట బ్రాంచి నందు15.00 గ్రాములు మరియు ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 202.00 గ్రాములు మరియు రామవరప్పాడు బ్రాంచి నందు 101.00 గ్రాములు కుదువ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు,
అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ-10.
సెల్: 88851 22377

In The Court of the IV Addl Junior Civil Judge at Vijayawada
O.S.No: 779/2020

Between :
Karedla Sreenu - Plaintiff
And
Alla Anjaiah - Defedent
To,
Alla Anjaiah S/o. Kondaiah
D.No : 41-1/12-23, Donka Road, Nehru Nagar, Krishna lanka Vijayawada -13.

పై నెంబర్ దావా మీపై రూ.3,58,800/- మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనె నిమిత్తము ది.02-03-2023వ తేదీన ఉదయం గం॥10.30లకు వాయిదా అయి వున్నది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని యిందుమూలముగా తెలియచేయటమైనది.

కె. మణికుమార్, అడ్వకేట్
విజయవాడ
విజయవాడ 23-02-23 సెల్ : 9391340034

Smt. VELAGAPUDI DURGAMBA SIDDHARTHA LAW COLLEGE
KANURU, VIJAYAWADA-7. AP., Ph:0866-2582592
(Affiliated to Krishna University) Approved by Bar Council of India)
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

ADMISSION NOTIFICATION FOR 'B' CATEGORY SEATS

Application Forms for admission into 3-Year LL.B and 5-Year B.A.LL.B and 2-Year LL.M Courses under 'B' Category (Management quota) for the academic year 2022-2023 will be issued at the college office. Last date for submission of duly filled in application forms along with proof of qualifications shall be 25.02.2023 & 26.02.2023.

Eligibility: 1) 3-Year Law Course: Pass in any Degree with a minimum of 45% marks in aggregate. 2) 5-Year Law Course: Pass in Intermediate or + 2 with a minimum of 45% marks in aggregate. 3) 2-Year LL.M Course: Pass In LL.B/B.A.LL.B with a minimum of 45% marks in qualifying exam. 4) Required Certificates: SSC, Intermediate or +2, Degree Marks Memo, Degree Provisional Certificates, Transfer Certificate and Study Certificates from 6th Class onwards-all in originals only.

(Sd/-)
Vijayawada, Dt:23-02-2023 **SECRETARY & CORRESPONDENT**

Smt. VELAGAPUDI DURGAMBA SIDDHARTHA LAW COLLEGE
KANURU, VIJAYAWADA-7. AP., Ph:0866-2582592
(Affiliated to Krishna University) Approved by Bar Council of India)
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

3&5 YEAR LAW COURSES & 2-YEAR LLM COURSE

SPOT ADMISSIONS AT 10.00 A.M. ON 25th & 26th FEBRUARY 2023

Vacant seats in 3-Year LLB, 5-Year B.A.LL.B and 2-Year LL.M. Courses in the College which arose due to non-reporting of candidates allotted by Convenor, LAWCET-2022 will be filled by the College at **10.00 A.M. on 25th & 26th February 2023** in the College through "Spot Admissions" in accordance with the guidelines issued by the Convenor, LAWCET-2022. Candidates seeking admission are informed to be present on **25th & 26th February 2023** with all their original certificates including LAWCET-2022 rank card, hall ticket and the prescribed tuition fee on that day.

Note: The admissions made at the institution are provisional and subject to ratification by the Convenor, LAWCET-2022. As per the guidelines , the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement.

(Sd/-)
Vijayawada, Dt:23-02-2023 **PRINCIPAL**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA.
E.P.NO. 3/2020
Arbitration Claim petition No.146/2018.

Between:
MARGADARSI CHIT FUND PVT. LIMITED, Rep.by it's Sr Manager cum Foreman Labbipet, Vijayawada-10. **- Decree Holder.**
and
MR.CH.LOKESH KUMAR & OTHERS - Judgement Debtors.
JUDGEMENT DEBTOR NO.3
MR. CHALAVADI NARASIMHA RAO
S/o. Ch.Chidambara Rao D.No.48-11/1-6/2, Opp:Water Tank, Kadiyala Rama Krishna Rao Road Currencynagar, Vijayawada-8.

Please take R.43 Notices that the above said Execution Petition by the Decree Holder for recovery of **Rs.1,41,581/-** with subsequent interest, costs, etc., posted to **14.03.2023** for your appearance. In case of your failure to appear before the **Hon'ble Court at 10.30 A.M., on 14.03.2023** either in person or through an advocate failing which the matter will be decided exparte.

(By Court Order)

SUNKARA RAJENDAA PRASAD,
ADVOCATE FOR DECREE HOLDER.

VIJAYAWADA, 30.01.2023

మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No : 1166/2021

Between :
Bank of Baroda
Rep by it's Branch Manager,
Eluru Road Branch
Vijayawada - 520002 **- Plaintiff**
And
Velayudam Hemanth kumar
S/o. Bala Subrahmanyam, Durga Non Veg - Biryani Point, Sitara Center Main Road, Vidyadarapuram, Vijayawada - **Defendant**

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై **రూ.1,86,528.30** పైసలు మరియు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో **ది.27-02-2023వ తేదీ ఉదయం 10.30గం॥ లకు** పై కోర్టులో మీరు స్వయముగా గాని, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది
గవర్నరుపేట
విజయవాడ - 520002
విజయవాడ 20-02-23 సెల్ : 9440320435